క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నందిగాం: నందిగాం జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం దమ్మలవీధికి చెందిన కారు డ్రైవర్ మీసాల నాగరాజుతో పాటు అదే వీధికి చెందిన అతని బంధువు ఎస్.రామారావు(42) కలిసి శ్రీకాకుళంలో ఒక ఆస్పత్రి నుంచి ఒక రోగిని వజ్రపుకొత్తూరు మండలం పూండికి తీసుకొచ్చారు. తిరుగు ప్రయాణంలో రామారావు డ్రైవర్ నాగరాజును కారు నడిపేందుకు ఇమ్మని అడగడంతో, కారు నడిపేందుకు రామారావుకు ఇచ్చి నాగరాజు పక్క సీట్లో కూర్చున్నాడు. అయితే నందిగాం ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదకు వచ్చేసరికి ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీ కొనడంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొంది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న రామారావు బయటకు ఎగిరి పడ్డాడు. రోడ్డుకు తల బలంగా తగలడంతో రామారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో నాగరాజుకు చిన్న గాయాలవ్వడంతో పోలీసులు 108 వాహనంలో టెక్కలి ఆస్పత్రికి తరలించారు. రామారావు మృతదేహాన్ని టెక్కలి మార్చురీకు తరలించారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

మందస: మండలంలోని గిరిజన పంచాయతీ సాబకోటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి

మందస: మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. మండలంలోని సాబకోట పంచాయతీ బుడంబోలో సోషల్ మొబలైజేషన్ క్యాంపెయిన్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిలిచిపోయిన సంఘాలను పునరుద్ధరించాలని, సీ గ్రేడ్‌లో ఉన్న సంఘాలను గుర్తించి సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ తేజ, వీవోఏ నేతాజీ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సవర కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూలిన పురాతన వంతెన

టెక్కలి రూరల్: నందిగాం మండలం గొల్లూరు గ్రామ రహదారిపై పురాతన వంతెన సోమవారం కూలిపోయింది. గ్రామ సమీపంలో ఉన్న వంశధార కాలువపై సుమారు 30 ఏళ్ల క్రితం ఈ వంతెన నిర్మాణం చేపట్టారు. వంతెన పైనుంచి గ్రానైట్ లారీలు తిరుగుతుండడంతో పటుత్వం కోల్పోయిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో సోమవారం ఆ వంతెనపై లారీ వెళ్తుండగా ఒక్కసారిగా రెండు భాగాలుగా విరిగిపోయింది. దీనివలన గ్రామంలోకి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాత్సల్య పథకం అభాగ్యులకు వరం

వజ్రపుకొత్తూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ పథకం' అభాగ్యులకు వరమని భారతీయ జనతా పార్టీ జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ గుంటు ధనరాజ్ అన్నారు. మండలంలోని పూండిలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నాయని తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత

సంతబొమ్మాళి: మండలంలోని వడ్డివాడ గ్రామానికి చెందిన కె.తవిటినాయుడు కేన్సర్‌తో గత కొద్దిరోజులుగా బాధపడుతున్నారు. దీంతో ఆయనకు సంతబొమ్మాళి యువజన సేవా సంఘం సభ్యులు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. సంఘం నుంచి రూ.5500 లు సేకరించగా, జిల్లా ఉమెన్ పోలీస్ సంఘం వారు రూ.2500 లు అందజేశారు. దీంతో మొత్తం రూ.8 వేలు ఆ కుటుంబ సభ్యులకు అందించారు. యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివాకర్ సేవలు ప్రశంసనీయం

కవిటి: తాను చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే ఆశయంతో శరీరం సహకరించకున్నా, ఆఫీస్ సబార్డినేట్‌గా దివ్యాంగుడు కొరికాన దివాకర్ ఉచితంగా సేవలు అందించడం అభినందనీయమని వక్తలు అన్నారు. ఈ మేరకు దివ్యాంగుడు దివాకర్ సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన చింతామణి అమ్మవారి ట్రస్టు సభ్యులు రూ.10,000 ఆర్థిక సాయాన్ని స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులు మీదుగా సోమవారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బెందాళం వెంకటేశ్వరరావు, పి.నీలాచలం, పి.చంద్రశేఖర్, బర్ల నాగు, దుర్యోధన పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కంచిలి: మండలంలోని మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి పరీక్షలు రాసిన ఐదుగురు విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ పరీక్షకు ప్రిపేర్ అవ్వడానికి స్టడీ మెటీరియల్‌ను సాలినపుట్టుగ గ్రామానికి చెందిన సాలిన రామారావు ఆర్థిక సాయంతో సమకూర్చారు. మెటీరియల్‌ను రామారావు సోదరుడు సురేష్ పాఠశాలలో సోమవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలే దేశానికి పట్టుగొమ్మలు

పంచాయతీలే దేశానికి పట్టుగొమ్మలని వక్తలు అన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ రాజ్ చట్టం వలన పరిపాలన వ్యవస్థ పటిష్టంగా ఉందని, రానున్న రోజుల్లో అందరి భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


వజ్రపుకొత్తూరు: అనంతగిరి సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి తదితరులు


టెక్కలి: నందిగాంలో సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామ్మూర్తి తదితరులు


మందస: మాట్లాడుతున్న కొత్తపల్లి సర్పంచ్ శనాపతి దివ్య


ఇచ్ఛాపురం రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం సర్పంచ్ కేశవరావుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న వెంకటరమణారావు


సంతబొమ్మాళి: అవార్డులు అందుకుంటున్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు


కవిటి: సర్పంచ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ కడియాల పద్మ


పలాస: సర్పంచ్‌లకు సన్మానం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


సోంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


వజ్రపుకొత్తూరు రూరల్: సర్పంచ్ పిట్ట గీతారాణిని సన్మానిస్తున్న ఎంపీపీ, అధికారులు

సంక్షేమ పథకాలతో బంగారు భవిష్యత్

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- కంబాల రాయుడుపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం


ప్రజల సమస్యలు వింటున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బంగారు భవిష్యత్ ఉంటుందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని కంబాల రాయుడుపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ చంద్రబాబునాయుడు మాయమాటలు చెబుతాడని, వాటిని నమ్మవద్దని సూచించారు. పొరపాటున టీడీపీ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలను జన్మభూమి కమిటీల చేతుల్లో పెట్టి, ప్రజలను గాలికొదిలేస్తాడని పేర్కొన్నారు. జూన్ నాటికి పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించుకుందామని తెలియజేశారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ వంక చిరంజీవి ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, తహసీల్దార్ బి.అప్పలస్వామి, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధు కేశవరావు, ఎంపీటీసీ సభ్యుడు కారి వెంకటరావు, ఉప సర్పంచ్ ఎం.సంధ్యారాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దిల తిరుపతిరావు, క్లస్టర్ ఇన్‌చార్జులు దున్న బాలరాజు, మద్దిల హరినారాయణ, కర్ని శ్రీను, చింత హేమారావు, ఎస్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీదిరి పరామర్శ

మందస: మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం పరామర్శించారు. పెద్దకేశుపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు మడియా రామకృష్ణ సోదరుడు కూర్మారావు మరణించగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. భేతాళపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు కీలు మోహనరావు తల్లి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వీరగున్నమ్మపురంలోని వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ అల్లుడు తలగాన వెంకటవరప్రసాదరావు, నాతుపురం-బొడ్లూరుకు చెందిన బొడ్డు తులసీరావు మరణించడంతో వారి కుటుంబాలను కలిశారు. అలాగే కుంటికోట మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుంపల లింగరాజు అనారోగ్యంతో బాధ పడుతుండడంతో ఆయనను కలిసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎంపీపీ డొక్కరి దానయ్య, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాంర ఢిల్లేశ్వరరావు, సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, మామిడి సింహాద్రి, దుంపల వైకుంఠరావు, ఎంపీటీసీ సూరాడ వాసు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొరకల కేశవరావు, పులారి కూర్మారావు, సార దూర్వాసులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వ్యాధులపై అప్రమత్తత అవసరం

కవిటి: కంటి వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. కవిటి-1 సచివాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. 70 మందికి కంటి పరీక్షలు చేసి, అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఎమ్మెల్సీ నర్తు పరామర్శ


కుశరాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

కవిటి: మండలంలోని ఆర్.భైరిపురం గ్రామానికి చెందిన పుల్లట కుశరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్‌లు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుశరాజు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇప్పిలి కృష్ణారావు, ఉప్పాడ శేషయ్య, యలమంచిలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జికి సన్మానం

టెక్కలి: టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరితకు అనంతపురం జిల్లాకు బదిలీ కావడంతో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆమెను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఏజీపీ జి.కృష్ణారావు, సీనియర్ న్యాయవాదులు కె.వెంకట్రావు, డి.రాజేశ్వరరావు, పి.బాబురావు, పి.చంద్రుడు, పి.ఆనంద్, ఎం.గోవింద్, ఎస్.దివాకర్, పి.బాలకృష్ణ, ఎస్.రాజన్నాయుడు, బి.కృష్ణారావు, ఎ.రాజేష్, పి.ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పని చేయాలి

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని మేఘవరం సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.1,026 కోట్లు ఈ ప్రభుత్వంలో ప్రజలకు అందాయని తెలియజేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ పి.సునీతరెడ్డి, ఎంపీటీసీ ఎస్.రాజారావు, మండల సచివాలయ కన్వీనర్ ఎం.భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, ఎం.అప్పారావు, ఎన్ని మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నినాదమే 'జగనన్నే మా భవిష్యత్'

టెక్కలి: ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల నుంచి వస్తున్న నినాదమే 'జగనన్నే మా భవిష్యత్' అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించినట్లు తెలియజేశారు. ప్రజలంతా ఎంతో అభిమానంగా సీఎం వైఎస్ జగన్ పాలనపై విశ్వాసం చూపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని చెబుతున్నారన్నారు. సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

టెక్కలి: ప్రయాణికుల కోసం ప్రజా రవాణా వ్యవస్థ అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. టెక్కలి నుంచి విశాఖపట్నంకు కొత్తగా వేసిన 3 స్టాప్స్ అల్ట్రా డీలక్స్ బస్సును సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎం ఎస్.శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ జీఎస్ఎన్ మూర్తి, యూనియన్ నాయకులు బి.ధనుంజయరావు, జీఎన్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ గొండేల సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు చింతాడ గణపతి, ఎన్.సాబతో, బసవల రమేష్, కె.అజయ్, బి.తులసీరావు, కె.జీవన్, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: రాష్ట్రంలో ఉన్న కండ్ర కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 13వ వార్డులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, నాయకులు కింజరాపు కోటి, యాళ్ల సంతు, కండ్రకుల పెద్దలు జోగులు బెహరా, ఉమా బెహరా, త్రినాథ్ బెహరా, భాస్కర్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సాగునీటి సమస్యలపై మంత్రికి వినతి


మంత్రి అంబటికి వినతిపత్రం అందజేస్తున్న పిరియా విజయ

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలు పరిష్కరించాల్సిందిగా రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ విన్నవించారు. ఈ మేరకు ఆముదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం రాపాక గ్రామంలో గొర్లె శ్రీరాములునాయుడు మడ్డువలస రిజర్వాయర్ ప్రాజెక్టు స్టేజి-2 పనుల శంకుస్థాపనకు సోమవారం విచ్చేసిన ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

చర్యలు తీసుకోవాలి

మందస: గిరిజనుల భూములను ఇతరులు ఆక్రమించుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ వికాస పరిషత్ నాయకులు కోరారు. ఈ మేరకు మందస పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల్లో వారసత్వంగా వస్తున్న భూములకు తప్పుడు రికార్డులు సృష్టించి మోసం చేస్తున్నారన్నారు. హంసరాలి పంచాయతీ నువాగాం ప్రాంతంలో ఇటువంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. వాస్తవాలను దాచిపెట్టి గిరిజనుల భూముల రికార్డులను తారుమారు చేయడంలో అధికారులు, సిబ్బంది హస్తముందని ఆరోపించారు. బాధిత గిరిజనులకు న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

కంచిలి: మౌలిక సదుపాయాల కల్పనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. స్థానిక డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో మండల పరిషత్ నిధులు రూ.2.5 లక్షల అంచనా వ్యయంతో హెవీ వాటర్ బోర్, మినీ వాటర్ ట్యాంక్ సిస్టమ్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, గురుకుల వైస్ ప్రిన్సిపాల్ పైల గణపతిరావు, ఏఎంసీ అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, డొక్కరి బలరాం, డొక్కరి దాలయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

మండలంలోని నువాగడ గిరిజన గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి పనులను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ప్రకాష్ చంద్రపండా, స్థానిక సర్పంచ్ సబితా గొమాంగో ్ం పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

టెక్కలి: ప్రతీ వ్యక్తి పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వర్రావు సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కె.కొత్తూరు గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో బలరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్యతపై శిక్షణా తరగతులను ప్రారంభించారు.

అధ్యక్షుడిగా నాగభూషణం

సోంపేట: సోంపేట కోర్టుల సముదాయంలో సోమవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరిగాయి. అధ్యక్షుడిగా సీర నాగభూషణం గెలిపొందారు. అలాగే ఉపాధ్యక్షుడిగా దువ్వాడ రమణ, కార్యదర్శిగా గోకర్ల రవీంద్రనాథ్, జాయింట్ కార్యదర్శిగా రట్టి హేమంత్ కుమార్, కోశాధికారిగా దున్న జోగారావును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా దువ్వ జగన్నాయకులు, వజ్జగోపి వ్యవహరించారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 25 వినతులు

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 25 వినతులు వచ్చాయని అధికారులు తెలియజేశారు. స్పందన విభాగంలో పరిపాలనాధికారి యు.పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చెబుతూ..!


మందస: మూలిపాడు పంచాయతీ గోపాలపురంలో...

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


టెక్కలి: వీఆర్‌కే పురం గ్రామంలో...


కోటబొమ్మాళి: దుప్పలపాడు గ్రామంలో...


కోటబొమ్మాళి: పంతులపేట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహిస్తున్న దృశ్యం


వజ్రపుకొత్తూరు: రామకృష్ణాపురం గ్రామంలో...